# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

ఆదివారం 16 మార్చి 2025


## ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న విద్యార్థులు

# ఉన్నత స్థాయికి ఎదగాలి...

ముత్తంగి పాఠశాలలో కృత్రిమ మేధ ఆధారిత బోధన ల్యాబ్‌ను ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు







మిగతా 4లో

## రామేశ్వరం బండ, గ్రామం, ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్

- ఇండ్ల నిర్మాణం పనులు నాణ్యతతో జరిగేలా చూడాలి.
- నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : పటాన్ చెరు మండలం, రామేశ్వరం బండ, గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇండ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా శిక్షణ పొందిన మహిళా మేస్త్రీలు ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన సిమెంట్ ఇటుకలను ఇండ్ల నిర్మాణంలో వినియోగించుకోవాలన్నారు. దీంతో తక్కువ ధరకు నాణ్యమైన ఇటుకలు లబ్ధిదారులకు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి ఇండ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు నిర్మాణం పనులను పరిశీలిస్తూ నిర్మాణం పనులు నాణ్యత జరిగేలా చూడాలని ఈ సందర్భంగా లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ,పి డి చలపతి రావు, తహసీల్దార్ రంగారావు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకుందాం

: మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు -
తెల్లాపూర్ లో సబ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభించిన ఎంపీ




మిగతా 5లో



## జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని లక్ష్మీ హంసిని

సిద్దిపేట:మేజర్ న్యూస్: విద్యా భారతి సంస్కృతి శిక్షా సంస్థాన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిల భారతీయ చాత్ర నిబంధ ప్రతియోగిత, జాతీయ స్థాయి వ్యాస రచన పోటీ పరీక్షలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని కాసోజు లక్ష్మీ హంసిని ప్రథమ స్థానంలో నిలిచిందని శనివారం శిశు మందిర్ ప్రధానాచార్యులు మోతుకు నరేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా వివరాలు తెలియజేశారు.నేర్చుకోవాలనే నిరంతర తపన ఉంటే విద్యార్థులు ఏ పోటీలోనైనా మొదటి స్థానంలో నిలవగలరని లక్ష్మీ హంసిని నిరూపించిందన్నారు నరేష్.లక్ష్మీ హంసినికి ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ బహుకరించి సత్కరించారు.ఈ పోటీల్లో పాఠశాల స్థాయి,జిల్లా స్థాయిలో,తదుపరి ప్రాంత స్థాయిలో ఎంపిక చేసిన వాటిని జాతీయస్థాయిలో పరిశీలనకు పంపిస్తారని ఆ విధంగా అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాస రచనల్లో తమ విద్యార్థిని నిలవడం చాలా గర్వకారణమని తెలిపారు.అనంతరం




పాఠశాల ఆచార్యుల బృందం,తోటి విద్యార్థినీ,విద్యార్థులు లక్ష్మీ హంసినిని అభినందించారు.

## అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు



మిగతా 8లో

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## – ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ యాదవరెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ :రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శనగల, పొద్దుతిరుగు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెట్లో దళారులను నా మీ మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. కాగా గతంలో ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ చెల్లిస్తామని చెప్పి రైతులకు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటవెంట రైతుల ఖాతాలో జమ చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశం గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సెక్రటరీ జాన్ వెస్లీ సూపర్వైజర్ మహిపాల్ , ఏడిఏ బాబు నాయక్, ఏఈఓ,నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు నక్క రాములు గౌడ్, రమేష్, చిట్కుల శివారెడ్డి,అరుణ్,మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఆవాస విద్యాలయ వార్షికోత్సవ కార్యక్రమాలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం 43వ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీడియాట్రిక్స్ డాక్టర్ కె. శివ కుమార్,సురభి హాస్పిటల్ పిఆర్ఓ సూరం పర్శరాములు విచ్చేశారు. కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు,మలకంబ్ యోగా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం సూరం పర్శరాములు మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలు సంస్కృతి,సాంప్రదాయాలు,క్రమశిక్షణతో కూడిన విలువలకి నిలయాలని తెలిపారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో



ఉన్నతస్థాయికి చేరుకున్నాక క్రమశిక్షణతో కూడిన బావి భారత పౌరుడిగా తన సాటి సమాజానికి సహాయ,సహకారాలు అందించాలని సూచించారు. ఆవాస విద్యార్థులకు ఫీజు తీసుకోకుండా ఉచితంగా వైద్యం చేసి మందులు కూడా ఇస్తామని పర్శరాములు హామీ ఇచ్చారు. తదుపరి డాక్టర్ శివ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తడకమడ్ల ఈశ్వరయ్య,పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం,జిల్లా కార్యదర్శి సాంబ శివరావు,పాఠశాల కార్యదర్శి మాంకాల లింగమూర్తి,జిల్లా సహాయకార్యదర్శి పోతురెడ్డి గారి వీరారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల నారాయణ,ప్రభంద కారిణి సభ్యులు క్యాస నాగరాజు, కాచం జగదీష్,మడుపు విజయలక్ష్మి,ప్రదానాచార్యులు మద్దుల నవీన్,అతిథులు, పోషకులు, ఆచార్యులు,మాతాజీలు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన డిసిసి అధ్యక్షుడు తూంకుంట నరసారెడ్డి

మర్కుక్ మేజర్ న్యూస్ : మండలంలోని కాశిరెడ్డి పల్లి దామరకుంట గ్రామాలలో శనివారం సీసీ రోడ్ పనులను ప్రారంభించిన డిసిసి అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్ ఎల్ ఎ తూంకుంట నర్సారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేసే పార్టీ ఉంది అంటే అది ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు అందులో భాగంగానే దామరకుంట గ్రామానికి 5 లక్షల నిధులతో సిసి రోడ్డు", కాశిరెడ్డి పల్లి గ్రామానికి ఆరు లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మలేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాకమ్ యాదగిరి మండల కాంగ్రెస్ నాయకుల సుగుణాకర్ రెడ్డి రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు,సిగం వెంకటేశం నారాయణ రెడ్డి బాబీ కిష్టయ్య ప్రభాకర్ సత్యనారాయణ బీర్బల్ సింగ్ జిత్తు జైపాల్ రెడ్డి మరియు దామరకుంట,



కర్కపట్ల ,కాశిరెడ్డి పల్లి వర్ధరాజపూర్ వివిధ గ్రామాలనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ఆధారిత బోధనతో విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బోధనతో విద్యార్థుల నైపుణ్యం పెంపొందుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా పలు పాఠశాలల్లో ఏఐ ఆధారిత బోధనను శనివారం ప్రారంభించారు. మండలంలో రెండు పాఠశాలలు ఎంపిక కాగా తిప్పారం ప్రాథమిక పాఠశాల, మంగోల్ ప్రాథమిక పాఠశాల్లో ఏఐ ఆధారిత బోధనను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ ఏఐ బోధన ఉపయోగపడుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వారిలో అభివృద్ధి చెందుతుందన్నారు. మానసిక వికాసం పెంపొంది చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతాయని పేర్కొన్నాడు. స్థాయినిబట్టి బోధన సాగుతుందన్నారు. విద్యార్థుల్లో ఈ బోధన ద్వారా అభ్యసన సామర్థ్యాలు పొందుతాయన్నారు. కార్యక్రమంలో తిప్పారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ బహదూర్,మంగోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగ ప్రభాకర శాస్త్రి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి మధురవాణి రామకృష్ణారెడ్డి మాధురి సత్య కృష్ణ,తిరుమల్ రెడ్డి రాంప్రసాద్ ఏ ఏ పి సి చైర్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు

## సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ




జహీరాబాద్, మేజర్ న్యూస్ : జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం మండలం ప్రభుత్వ పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో ఝరాసంగం మండల కేంద్రంలో గల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో, కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు. న్యాయమూర్తి న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో నిజజీవితంలో చట్టాల ఉపయోగం, సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ , వైస్ ప్రెసిడెంట్ మానెన్న సీనియర్ న్యాయవాది పాండురంగా రెడ్డి న్యాయ వాదులు రుద్రయ్య స్వామి సయ్యద్ షకీల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి



మునిపల్లి మేజర్ న్యూస్ : చేపలు పట్టేందుకు వెళ్లి కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన తగడపల్లి గ్రామ శివారులో శనివారం నాడు చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిన్నచేల్మెడ గ్రామానికి చెందిన దూదేకుల అమీరుద్దీన్ (30), ఇదే మండలం తకడపల్లి గ్రామానికి చెందిన సద్దాం, అహ్మద్ లు కలిసి తగడపల్లి గ్రామ శివారో గల సింగూర్ బ్యాక్ వాటర్ లో కరెంటు వైర్లతో చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ తగిలి అమిరుద్దీన్ మృతి చెందాడు. మృతుని సోదరుడు దూదేకుల బషిరోద్దీన్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో శనివారం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సునీత మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాల న్నారు. తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విజయ్,సోహెల్, రజాక్, పాల్గొన్నారు.

# విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి

## - ఎంపీపీఎస్ హెచ్ఎం అయోధ్య - ఆకునూరులో ఏపీపీసీ సమావేశం

చేర్యాల : చేర్యాల మండలం ఆకునూర్ గ్రామంలో పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆకునూరు ఎంపీపీఎస్ హెచ్ఎం మేడిచెల్మి అయోధ్య సూచించారు. శనివారం మండలంలోని ఆకునూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశానికి ఆయన హాజరరై మాట్లాడారు.





పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారా లేదా? పిల్లలు బాగా చదువుతున్నారా ? అనే విషయాలు తెలుసుకోవాలంటే ప్రతీ తల్లిదండ్రి ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశాలకు తప్పనిసరి హాజరుకావాల్సి ఉంటుందని అన్నారు. పిల్లలు ఎలా చదువుతున్నారు. వారికి ఎలాంటి సమస్యలు ఉన్నాయి. అనే విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు వస్తే పిల్లల సామర్థ్యం తెలుస్తుందని హెచ్ ఎం వివరించారు. అనంతరం విద్యార్థుల చేత చిత్రలేఖన చేపించి, కథలు రాసి చెప్పించారు. ఇటీవల టీఎల్ఎం మేళాలో ఆకునూరు పాఠశాలకు గణితంలో మొదటి బహుమతి రావడంతో హెచ్ఎం, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అందే అశోక్, ఉపాధ్యాయులు సమ్మయ్య, రాజయ్య, ప్రేమ్ కుమార్, రాధాబాయి, సరోజినీ దేవి, భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆకునూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం ఆకునూర్ గ్రామంలో కొమ్మురి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకుసిసి రోడ్ పనులను ప్రారంభించిన చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్ మాధవరెడ్డి తాడికొండ రాములు బొయిని రాజు రణం శ్రీకాంత్ శనిగరము నరేందర్ జంబుల వెంకటరెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినారు.

# విజయ డైరీ మిల్క్ ఏజెంట్లకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## -నిరసన వ్యక్తం చేస్తున్న ఏజెంట్లు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండలంలోని విజయ పాలకేంద్రం వారు గ్రామీణ ప్రాంతాలలోని ఏజెంట్లకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెద్ద శంకరంపేట లోని విజయ మిల్క్ పాలకేంద్రం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఏజెంట్లు మాట్లాడుతూ ఇతర మండలాలలో విజయ మిల్క్ ఏజెంట్లకు పెండింగ్ బిల్లులు చెల్లించారని.. పెద్ద శంకరంపేట మండలంలోని ఏజెంట్లకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు పేర్కొన్నారు.. ఈ విషయమై విజయ మిల్క్ జిల్లా అధికారికి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా వెంటనే పెద్ద శంకరంపేట మండల విజయ డైరీ మిల్క్ పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఏజెంట్లు కోరుతున్నారు... ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విజయ మిల్క్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# నస్కల్ ఎం పి పి ఎస్ కి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ బోధన





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) లో శనివారం రోజున ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన విధానాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగరిక ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా సాంకేతిక పరిజ్ఞానంతో పోటీపడేలా, సి, గ్రేడ్ విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలు బయటపడేలా, విద్యార్థుల హాజరు పెంచేలా, వినూతన విద్య లో భాగంగా నూతన విద్య విధానాన్ని జిల్లాలోని, 17, పాఠశాలలో భాగంగా నిజాంపేట మండలం పరిధిలో నస్కల్ ప్రాథమిక పాఠశాలలు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తామన్నారు. యొక్క ఎంపిక కార్యక్రమానికి కృషిచేసిన జిల్లా విద్యాధికారి రాధా కిషన్, మండల ఎంఈఓ యాదగిరి.

# జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వం రద్దు చేయండి

**- రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను దూషించడం సిగ్గుచేటు - కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సభ్యత్వ రద్దు మరిచిన కేటీఆర్**

**- దళిత సమాజానికి మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలి : డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి**



టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం కాకుండా ఆయన శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తాననడం దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుందని ఎద్దేవా చేశారు. అయితే గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాసన సభ్యత్వాలను రద్దు చేసిన విషయాన్ని కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు గుర్తుకు తెచ్చుకోవాలని విమర్శించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అగౌరవపరచడం సిగ్గుచేటు కాగా, ఆయనకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఆందోళనల పేరిట రోడ్డున పడడం తగదని నిలదీశారు. ముఖ్యంగా దళితులంటే కెసిఆర్ కుటుంబానికి గిట్టదని, నాడు దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ తానే సీఎం పదవిలో కూర్చున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా అప్పటి మంత్రి రాజయ్యను ఎలాంటి కారణం లేకుండా మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి దళిత సమాజాన్ని కించపరిచినట్లు తెలిపారు. అసెంబ్లీలో జరిగిన సంఘటనలకు బాధ్యత వహించి కెసిఆర్ తన ఎమ్మెల్యేలను మందలించాల్సింది పోయి మౌనంగా ఉండడంలో అంతర్యమేమిటని నిలదీశారు. ఉద్యమ కాలం నుండి ఆ పార్టీలో దళితులకు అవమానమే జరగగా, ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న ప్రేమను ప్రజలు, దళిత సమాజం అర్థం చేసుకోవాలని వివరించారు.

# బాదిత కుటుంబాన్ని పరామర్శించిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు పంపరి నగేష్, నానమ్మ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

## అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్స ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సివిల్ జడ్జ్శ్రీమతి బి ప్రియాంక,






గజ్వేల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ నందు అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకొని వినియోగదారుల క్లబ్ ,మహిళ సాధికారత విభాగం వారు సంయుక్తంగా ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ వారి సహకారంతో వినియోగదారుల హక్కులపై, మహిళల హక్కుల పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి పి .శ్రీలత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల్ లీగల్ కమిటీ చైర్ పర్సన్ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి.బి.ప్రియాంక హాజరై వినియోగదారుని హక్కులు, ఆన్లైన్ కొనుగోలు మోసాలు, మరియు మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. గజ్వేల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ మహిళల పట్ల జరుగుతున్న నేరాలను చెబుతూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ,డ్రగ్స్ నివారణ చర్యల గురించి, లైంగిక వేధింపుల గురించి, పోక్సో చట్టం, షీ టీం, భరోసా ,సఖి సెంటర్లు వాటి నుండి అందే సేవలను అందుకోవాలని వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు పి .గోపాల్, ఉపాధ్యక్షులు కె.వినోద్ ఐ.క్యూ.ఏ.సి.కో-ఆర్డినేటర్ ఎమ్.ఎమ్ .లక్ష్మి, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ డి .సుజాత, వాణిజ్య విభాగం తరఫున వి.సరోజన ,పి.నరేష్ కుమార్, డాక్టర్ కె.సరోజ, డాక్టర్ శ్రీలత, డాక్టర్ మురళీధర్, సిహెచ్ ఉమారాణి ,ఎం దేవదాసు, శృతి అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### ✦ ముత్తంగి పాఠశాలలో కృత్రిమ మేధ ఆధారిత బోధన ల్యాబ్ ను ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు

పటాన్ చేరు మేజర్ న్యూస్ : కృతిమ మేద ఆధారిత బోధన అభ్యసన ప్రక్రియను జిల్లా కలెక్టర్ శనివారం ముత్తంగి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అభ్యాసన ప్రక్రియలు కృత్రిమ మేధాను వినియోగించడం వలన బోధన సులువుగా అవుతుందని విద్యార్థుల అభ్యాసన మెరుగుపడతాయని కలెక్టర్ అన్నారు. బోధన ప్రక్రియలు నూతన పద్ధతుల భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ముత్తంగి ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేద ఆధారిత బోధన అభ్యాసన ప్రక్రియలను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. చదువులో







విద్యార్థులు అందరితో సమానంగా చదువుకునే సామర్థ్యాన్ని అందించే విధంగా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలపై ఆమె సమీక్షించారు. తల్లిదండ్రులను పూర్తిస్థాయిలో పాఠశాలల అభివృద్ధిలో భాగ్యస్వాములు అయ్యేలా చూడాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫాం – కంప్యూటర్ , మధ్యాహ్న భోజనం, ఈవినింగ్ స్నాక్స్, విద్య లాంటివి బాల బాలికలు ఆత్మరక్షణకు కరాటే లాంటి విద్య –లు నేర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదువుకొని ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రుల పేరుని ఉపాధ్యాయుల పేరుని గుర్తించే విధంగా తీర్చిదిద్దాలని విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, అకాడమిక్ మేనిటరింగ్ అధికారి శ్రీమతి అనురాధ, సీఎంవో వెంకటేశం, మండల విద్యాధికారి నాగేశ్వరరావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, పాఠశాల కమిటీ అధ్యక్షులు సభ్యులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ అమర్ సింగ్

రామయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తూప్రాన్ మెడికల్ సూపరిండెంట్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అమర్ సింగ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అయన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు డాక్టర్లు ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య కార్యకలాపాలను ఎలా సిబ్బంది నిర్వర్తిస్తున్నారని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్యం అందించే దిశగా డాక్టర్లు అన్ని రంగాల్లో కృషి చేయాలని ఆయన సూచించారు. 30 పడకల ఆస్పత్రిలో నూతనంగా డాక్టర్లు,నర్సుల అవసరమైన సిబ్బంది కోసం వారి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి విజిలెన్స్ అధికారి రవీందర్ సందర్శించారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాలను చూసి తనిఖీ చేశారు. ఏదైనా నిల్వ ఉంచకుండా ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని



ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. వారి వెంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లింబాద్రి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

### ✦ ముత్తంగి మహాత్మ జ్యోతిబాపూలే ఇంటర్ పరీక్షల కేంద్రం, వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇంటర్ పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. పటాన్చెరు మండలం ముత్తంగి లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల , కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటులను, పరీక్షా నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు సౌకర్యార్థం తాగునీటి వసతితో పాటు ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి అత్యవసర మందులు





అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ పాఠశాలల్లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవం–ణలో పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు , ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

- ప్రతి ఒక్క విద్యార్థి ని ఉపాధ్యాయులు వ్యక్తిగత బాధ్యత తీసుకొని మార్గ నిర్దేశనం చేయాలి

- నాణ్యమైన మెనూ అందించాలి

***– మెదక్ పట్టణంలో గిరిజన మినీ గురుకులం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్***







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయ–ులేనని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు మెదక్ పట్టణంలో గిరిజన మినీ గురుకులాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మినీ గురుకులాన్ని సందర్శించి, వాటిల్లోని పరిశుభ్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, బోధనా సామర్థ్యాలు, ఆహార భద్రత, తదితరాల వంటి వాటిని పరిశీలించి, మెనూ ప్రకారం ఆహారం అందించాలని,తెలిపారు. తరగతి గదులలో విద్యార్థులతో మమేకమై వారి విద్యా ప్రతిభను పరీక్షించి, పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఆరోగ్యముపట్ల మానసికంగా దృడంగా ఉన్నప్పుడు విద్య పట్ల ఆసక్తి చూపుతారని ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు మానెగల రామకిష్టయ్య నివాసంలో శనివారం నాడు హవేలీ ఘనపూర్ మండలం చౌట్లపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం పెద్దలు శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవానికి హాజరుకావాలని అయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20 21వ తేదీలలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో మొదటి రోజు ధ్వజారోహణ కార్యక్రమం,గణపతి పూజ అఖండ దీపారాధన రెండవ రోజు అగ్ని ప్రతిష్ట హెూమ కార్యక్రమం అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచయ్య,శంకర్,రాములు సిద్దయ్య,లింగం,మహేందర్ సత్యనారాయణ పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పై కలెక్టర్ ఆరా

## మున్సిపాలిటీలో తనిఖీ

## - ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించండి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) పై సంగారెడ్డి కలెక్టర్ సోమవారం మున్సిపాలిటీ అధికారులను ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగకుండా చూడాలని, ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు. సంగారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, అధికారులు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఎంతమంది ప్రజలు రిజిస్టర్ చేసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులు వెంటనే ప్రాసెస్ చేయాలని, ప్రజలు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలకు ఎల్ఆర్ఎస్ రాయితీ గురించి పూర్తి అవగాహన కల్పించాలి. అప్లికేషన్ స్టేటస్పై స్పష్టత ఉండాలి. ఎలాంటి అనవసర జాప్యం లేకుండా తక్కువ సమయంలో దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి" అని తెలిపారు. అధికారుల నుంచి విభిన్న విభాగాల్లో ప్రస్తుత పరిస్థితిపై సమీక్షించిన ఆయన, అన్ని పనులను సమర్థంగా పూర్తి చేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం అగత్యం కాదని హెచ్చరించారు. పెండింగ్ దరఖాస్తులు ఉండకూడదు. పెండింగ్ దరఖాస్తుల గురించి అడిగిన కలెక్టర్, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు సమయానికి సేవలు అందించాలని స్పష్టం చేశారు. "ప్రతి ఫైల్ ముందుకు కదలాలి, ఏ ఒక్క దరఖాస్తు కూడా నిలిచిపోవద్దు. ఎల్ఆర్ఎస్ ద్వారా ప్రజలు తక్కువ ఖర్చుతో ప్రయోజనం పొందేలా చూడాలి" అని తెలిపారు.
ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా

## : కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను 45 రోజుల్లో పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి,





పనుల పురోగతిని అంచనా వేశారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి గృహ నిర్మాణ శాఖ మాణిక్యం, , ఈ.ఈ పి ఆర్ నరసింహులు,డి .ఈ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకుందాం

## : మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు - తెల్లాపూర్ లో సబ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభించిన ఎంపీ

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : కేంద్ర సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శనివారం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో సబ్ పోస్ట్ ఆఫీస్ ను మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇక్కడికి వచ్చినప్పుడు సాఫ్ట్వేర్ ఉద్యోగులు మాకు ఇక్కడ పోస్ట్ ఆఫీస్ కావాలని కోరడం జరిగిందని అన్నారు. ఇక్కడ పోస్ట్ ఆఫీస్ లేకపోవడంతో బీహెచ్ఈఎల్, చందానగర్ వెళ్లి పనులు చేసుకొని రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. దానితోపాటు స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పోస్టల్ అధికారులతో మాట్లాడి సబ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు సంబంధించిన ఆధార్ కార్డు, బ్యాంకు కార్డులు, మిగతావి ఏవైనా పోస్ట్ ఆఫీస్ ద్వారానే ప్రజలకు చేరువవుతాయని చెప్పారు. అదేవిధంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ తెలంగాణపురంగా పేరు మార్పునకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి మంత్రి దామోదర రాజనర్సింహ, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రావాల్సింది కానీ, మంత్రికి అసెంబ్లీ కొనసాగుతుందని, స్థానిక ఎమ్మెల్యే నివాసంలో శుభకార్యం ఉన్నందున వారు రాలేకపోయారని అన్నారు. ఇరువురితో మాట్లాడే



పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవం చేయడం జరిగిందని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని చెప్పారు. మెదక్ పార్లమెంటు పరిధిలో కొన్నిచోట్ల పోస్ట్ ఆఫీస్ సేవలకు అంతరాయం ఉందని, వాటి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పోస్టల్ అధికారి మురళి కుమార్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ ఎం.సంగారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, తెల్లాపూర్ బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు రాంబాబు, మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వసూళ్లపై స్పెషల్ ఆఫీసర్

## శ్రీపాద రామేశ్వరరావు సమావేశం

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న మున్సిపాలిటీ కార్యాలయాన్ని శనివారం నాడు స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ ఆధ్వర్యంలో మేనేజర్ ఎం.శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి వార్డు అధికారులు జూనియర్ అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బందితో ఆస్తి పన్ను వసూళ్లు మరియు ఇతర పన్నులు వసూళ్లకు సంబంధించి అయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రామాయంపేట మునిసిపాలిటీలో ఆస్తి పన్నుల వసూళ్ల శాతాన్ని మెరుగుపరచడానికి మున్సిపాలిటీ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పట్టణంలో మొండి బకాయిదారులు అందరికీ జప్తు నోటీసులు జారీ చేసి వసూలు చేయాలని తెలిపారు. ఈ మార్చి నెల ఆఖరి వరకు ఆస్తి పన్నులు మరియు ఇతర పన్నులు 95% వసూలు చేసే దిశగా అధికారులు పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్





పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో నిర్మిస్తున్న- ఇందిరమ్మ ఇండ్లను శనివారం నాడు- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు -వేగవంతం చేయాలన్నారు. స్వయం- సహాయక - ద్వారా శిక్షణ పొందిన మహిళ - మేస్త్రిలు ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహిళ స్వయం సహాయక సంఘాలు -తయారు చేసిన- సిమెంటు- ఇటుకలను ఇండ్ల నిర్మాణంలో వినియోగించుకోవాలన్నారు. దీంతో తక్కువ ధరకు నాణ్యమైన ఇటుకలు- లబ్ధిదారులకు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి ఇండ్ల నిర్మాణాల పురోగతిని- అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ - పనులు నాణ్యతంగా జరిగేలా- చూడాలని అధికారులకు ఆదేశించిన కలెక్టర్. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ పిడి చలపతిరావు, తాసిల్దార్ రంగారావు, ఇంజనీరింగ్ అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

## : రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశములు



అనుసరిస్తూ జిల్లా ఎన్నిక అధికారి మరియు జిల్లా కలెక్టర్, మెదక్ గారి ఆదేశాల అనుగుణంగా శనివారం మెదక్ ఆర్డీవో కార్యాలయంలో అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో రమాదేవి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రమాదేవి ప్రధానంగా ఫారం-6, 7,8 ల గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగినది. ఓటరు జాబితా నిరంతర నమోదు మరియు బూత్ స్థాయి ప్రతినిధుల నియామకం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పోతిరెడ్డిపల్లి లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం : ప్రధానోపాధ్యాయులు టి కిషన్



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల కల సహకారం అందించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు వివిధ రకాల కలలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కొంతమంది విద్యార్థులు కథలు చెప్పడం జరిగింది మరి కొంతమంది విద్యార్థులు చిత్రలేఖనంలో నైపుణ్యం ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల కలలో నైపుణ్యం చూపుతున్నారని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. వివిధ రకాల ప్రదర్శనలు తల్లిదండ్రులకు ఎంతో నచ్చాయి. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి ఆయిల్ రెడ్డి, ఈ అంజనేయులు, కే విజయ్ కుమార్, ఆర్ సంధ్యారాణి, అంగన్వాడీ టీచర్లు కత్తుల అండాలు, గర్నపెల్లి ఉపేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమతి లేని మసీదు పై చర్యలు తీసుకోవాలి : విశ్వహిందూ పరిషత్

**- సంగారెడ్డిలో మరో ముత్యాలమ్మ ఘటన కానీవ్వవద్దు - ఇల్ల మధ్యలో అక్రమంగా మసీదు నిర్మాణం - ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికార యంత్రాంగం - శిక్షణ తరగతుల పేరుతో విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు అనుమానం - స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తూ, వార్నింగ్ ఇస్తున్న ముస్లింలు - అడ్రస్ లేని వ్యక్తులు వచ్చి నమాజు చేస్తూ ఇబ్బందులు సృష్టించడం - ఇదేంటని నిలదీసిన వారిపై తీవ్ర స్థాయిలో దబాయింపులు - మున్సిపల్ కమిషనర్, కలెక్టర్లకు విన్నవించిన కూడా చర్యలు శూన్యం - ఎస్పీ, అదనపు కలెక్టర్ ను కలిసి గోడువెల్ల బోసుకున్న బాధితులు - సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఘటన మాదిరి మరో ఘటనకు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్**

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ఆరవ వార్డులో అక్రమంగా నిర్మించిన మసీదును తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. నివాస స్థలాల మధ్య అక్రమంగా మసీదు నిర్వహించడం, మదర్స కొనసాగించడాన్ని స్థానిక కాలనీవాసులు తీవ్రంగా తప్పుపట్టారు. మొదట తన ఇల్లును తన కూతురుకు నిర్మించి ఇస్తానని నమ్మ బలికిన ఓ వ్యక్తి.. నిర్మాణం పూర్తయ్యాక మసీదుగా మార్చాడు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు, ఆ కాలనీకి సంబంధంలేని బయటి వ్యక్తులు వచ్చి అక్కడ నమాజు చేయడం ప్రారంభించారు. అదేవిధంగా అక్కడ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం, మానసిక వికాస కేంద్రం నిర్వహిస్తున్నట్లు బోర్డులు తగిలించి రకరకాల విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదేంటి అని అడిగితే.. "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి చూద్దాం .. ఒక్కొక్కరిని అంతం చేస్తాం.. ఒక్కొక్కరి సంగతి చూస్తాము" అంటూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అక్కడికి వచ్చి నమాజు చేయడం,మహిళలను వెకిలిగా చూడటం తదితర అవమానకర వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. దీంతో స్థానికులు సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్, ఆర్డిఓ, ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ వారి ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాకపోగా, మరింత రెట్టింపు స్థాయిలో పనులు పూర్తి చేసి ఇంటిని మసీదుగా మార్చివేశారు. ప్రస్తుతం నమాజు చేస్తున్నారు. దీంతో స్థానిక కాలనీవాసులు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు శనివారం జిల్లా ఎస్పీ పంకజ్ గారిని,జిల్లా అదనపు కలెక్టర్ మాధురి గారిని కలిసి గోడు వెళ్ళబోసుకున్నారు. అనుమతి లేకుండా అక్రమంగా నిర్మించిన మసీదును కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల మధ్యలో మతపరమైన విద్వేషాలు సృష్టించవద్దని వేడుకున్నారు. ఈ విషయంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు స్పందించి కాలనీవాసులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి , ధర్మ ప్రసార్ రాష్ట్ర సహా ప్రముఖ్ సుభాస్ చందర్ మాట్లాడారు. అధికారులు అలసత్వం వీడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంబంధం లేని వ్యక్తులు, గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా కొనసాగుతున్న మసీదులో నమాజు చేస్తున్నారని పేర్కొన్నారు. శిక్షణ తరగతుల పేరుతో ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల వారిని పిలిపించి ఉ



గ్ర శిక్షణ ఇస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఇదే విధమైన శిక్షణ పేరుతో గతంలో సికింద్రాబాద్ ముత్యాలమ్మ మందిరం విషయంలో తీవ్ర ఉద్రిక్త సంఘటనలు గుర్తు చేశారు. శిక్షణ ఇస్తున్న శిక్షకులు ఎవరు ..? ఆ సంస్థ ఏది..? దానికి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి..? నిర్వాహకులు ఎవరు..? అనే విషయంపై పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం లోతుగా ఆలోచించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కాలనీలో అక్రమంగా మసీదు నిర్మించిన వ్యక్తి ఇప్పటికే దాదాపు పది ప్రాంతాలలో 10 అక్రమ మసీదులు నిర్మించి శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం ఉందని చెప్పారు. దీనిపై లోతుగా ఆలోచించి ప్రమాదం జరగకముందే దాన్ని అంతం చేసే చర్యలు చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోక ముందే అసలు దోషులు ఎవరో గుర్తించి వాళ్ళను కఠినంగా శిక్షించాలని, అక్రమంగా నిర్మించిన మసీదును కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాత్సారం వహిస్తే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని మధురనేని సుభాష్ చందర్, ధర్మ ప్రసార్ రాష్ట్ర సహ ప్రముఖ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు పాల్గొన్నారు.జిల్లాకర్యదర్శి ప్రకాష్ హరికిష్షన్, బజరంగ్ దళ్ జిల్లా నాయకులు ప్రభు గౌడ్,మనోజ్,లక్ష్మణ్,కరుణాకర్,శ్రీకాంత్,సందీప్, తరుణ్, బీజేపీ నాయకులు ద్వారకరవి,మందుల నాగరాజు, కాలనీ వ్యక్తులు హరిసింగ్,మార్కండేయ,మల్లేష్ గౌడ్,రాంచందర్ ,శేఖర్ మరియు కాలనీ మహిళలు పాల్గున్నారు.

# మాదిగలను మోసం చేసిన రేవంత్ రెడ్డి

**- రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మాదిగల బతుకులు బజారున పడ్డాయి**
**: మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ , ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు**




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు 5 వ రోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరసన దీక్షలు సాడాకుల కృష్ణ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు అధ్యక్షతన జరుగుతున్న దీక్షలకు ముఖ్యఅతిథిగా హాజరైన మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగాల ఫలితాలను వెల్లడించి మాలలతో పెట్టుకుంటే తన సీఎం పదవికి ముప్పు వస్తుందని పిరికివాడిలా భయపడి.. మొదటినుండి తనకు అన్ని విధాలుగా అండగా ఉండి రాజకీయంగా ఎదగడానికి బిక్ష పెట్టిన మాదిగ జాతిని మోసం చేసిన మోసగాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్లో వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతికి న్యాయం చేస్తానని నిండు శాసనసభలో మాట్లాడి, నేడు దాన్ని విస్మరించి దగకోర్ ముఖ్యమంత్రిగా మాదిగ జాతిని విస్మరించి మాలలకు ఒత్తసు పలికిన సందర్భంగా ఇట్లాంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిన్ను రాజకీయంగా భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఇకనైనా సోయి తెచ్చుకొని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ప్రతి ఉద్యోగంలో మాదిగలకు రిజర్వేషన్ల వాటా కల్పించాలని డిమాండ్ చేస్తున్నము. లేని పక్షంలో మాదిగల ఆగ్రాహానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని గుర్తు చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు గంధ గల వీరయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా గౌరవాధ్యక్షులు, బూడిద నవాజ్ మాదిగ సీనియర్ నాయకులు, గంగేరి శ్రీనివాస్ మాదిగ సంగారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు, కాశీపురం ఆంజనేయులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, కంది ప్రవీణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిన్నారం మండల అధ్యక్షులు, కోలుకుందా మోహన్ మాదిగ సదాశివ్పేట్ మండల్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు, ఈదుగాని లింగం మాదిగ రాకేష్ మాదిగ, అంతాయిపల్లి రాములు మాదిగ, నడిమింటి నరసింహులు మాదిగ, శాంతయ్య మాదిగ, జనార్దన్ మాదిగ లక్ష్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నిరసన దీక్ష

**- డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించండి - నల్లవల్లి రైతుల ఆవేదన**






గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల కేంద్రంలోని నల్లవల్లి గ్రామ-పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ ఫారెస్ట్ లో -ఏర్పాటు చేస్తున్న-డంపింగ్ యార్డ్ -ను వెంటనే -తొలగించాలి అంటూ- నల్లవల్లి గ్రామస్తులు-దీక్ష కొనసాగిస్తూనే ఉన్నారు. శనివారానికి 39 రోజులు- సంపూర్ణంగా- దీక్ష చేపట్టిన రైతులు, జేఏసీ నాయకులు గ్రామస్తులు మాట్లాడుతు...ఇకనైనా మా గోడు పట్టదా- అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. మా గ్రామాలు పల్లెలు పచ్చని -పొలాలతో -కలకలలాడుతుంటే -కాలుష్య కసారాన్ని తెచ్చి- మా గ్రామాలలో వేయడం- సరైన పద్ధతి కాదు- అంటూ వెంటనే-జిఓ రద్దుచేసి డంపింగ్ యార్డ్ ను వెంటనే ఇక్కడి నుండి తొలగించాలంటూ- దీక్ష శిబిరం నుంచి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతులు జేఏసీ నాయకులు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణం

**-ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణా కట్టడాలపై చర్యలు తీసుకోండి..**
**-ఎంపీఓ విష్ణువర్ధన్ కు వినతి పత్రం**



సిద్ధిపేటరూరల్,మేజర్ న్యూస్: ప్రభుత్వ భూమిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణా కట్టడాలపై చర్యలు తీసుకోవాలని చిన్నకోడూరు మండలం ఎల్లాయిపల్లి గ్రామానికి చెందిన తోట్ల నరసింగం అన్నారు. శనివారం రూరల్ మండల పరిధిలోని ఇరుకొడు గ్రామ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 278 లో ఉన్న ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రూరల్ ఎంపీవో విష్ణువర్ధన్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు కేటాయించిన ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఎటువంటి ఆధారాలు లేకుండా రాజకీయ నాయకుల అండతో గౌరిశెట్టి బాలకిషన్ అనే వ్యక్తి ఫామ్ హౌజ్ నిర్మాణం చేపట్టాడని ఆయనతోపాటు అనేకమంది కి ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టారని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వాటిపైన విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమి ని స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.

# మర్మాముల లో పిడిఎస్ బియ్యం పట్టివేత

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని మరుమాముల గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన పిడిఎస్ బియ్యాన్ని టాస్కోర్స్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. గ్రామంలోని రేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి గుర్తు తెలియని వ్యక్తి పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి గ్రామంలోని ఉప్పల సుశీలా అనే వృద్ధురాలు ఇంట్లో బియ్యాన్ని నిల్వచేశాడు. నమ్మదగిన సమాచారం మే-రకు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇంట్లో సోదాలు నిర్వహించి ఐదు క్వింటాల 50 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బియ్యాన్ని స్థానిక పోలీస్ లకు అప్పజెప్పగా ఆర్ఐ రమేష్ పంచనామా నిర్వహించి బియ్యాన్ని స్థానిక రేషన్ డీలర్ కు అప్పజెప్పారు.

# అనుమతి లేని ప్రార్థనా మందిరంపై చర్యలు తీసుకోవాలని వినతి

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని శాంతినగర్లో అనుమతి లేకుండా నిర్మించబడిన ఓ ప్రార్థనా మందిరంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులు శనివారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్కు వినతిపత్రం సమర్పించారు. స్థానికుల ప్రకారం, నివాస ప్రాంతంలో అనుమతి లేకుండా నిర్మించిన ఈ ప్రార్థనా మందిరానికి ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులు తరచూ వచ్చి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నిర్మాణంపై ఇప్పటికే మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. అధికారుల అలసత్వం కారణంగా సమస్య మరింత తీవ్రతరం అవుతుందని, దీనిపై వెంటనే చర్యలు తీసుకొని ప్రార్థనా మందిరాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. అదనంగా, దీనిపై స్పందన లేకుంటే స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రం సమర్పన కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు



వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి నేత కమలాకర్కి డాక్టర్ రేట్



మద్దూరు/మేజర్ న్యూస్ : బి ఆర్ ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓయూ జేఏసీ నేత జంగిటి కమలాకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి శనివారం డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన కమలాకర్ తన ప్రాథమిక విద్యను గ్రామంలోనే పూర్తి చేశాడు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో పిహెచ్ డి లో చేరారు. చేంజింగ్ అర్బన్ గవర్నెన్స్ ఆఫ్ ఇండియా అనే అంశంలో ప్రొఫెసర్ వై ప్రార్ధసారథి పర్యవేక్షణలో తన పరిశోధనలను పూర్తి చేశారు. కమలాకర్ అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులలో తన పరిశోధన పత్రాలను సమర్పించి అనేక అవార్డులు పురస్కారాలను అందుకున్నారు. కమలాకర్ బి ఆర్ ఎస్ వి లో ప్రస్తుతం చురుకైన పాత్రను పోషిస్తున్నారు. బిఆర్ఎస్ అగ్రనేతలకు కమలాకర్ అత్యంత సన్నితంగా ఉంటూ రాజకీయాల్లో తనదైన గుర్తింపు సాధించాడు. జింగిటి కమలాకర్ సాధించిన విజయం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని పలువురు కొనియాడారు. డాక్టరేట్ పట్టాను అందుకున్న కమలాకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు గ్రామస్తులు కుటుంబ సభ్యులు స్నేహితులు బి ఆర్ ఎస్ నాయకులు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేసిన కౌడ శ్రీనివాస్ గుప్తా



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రములోనీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 46 మంది విద్యార్థినీలకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, హాల్ టికెట్ కవర్లను
కౌడిపల్లి కాంగ్రెస్ నాయకులు , మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు కౌడ శ్రీనివాస్ గుప్తా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి మండలంలోనె టాపర్ గా నిలవాలని ఆయన అన్నారు. విద్యార్థినిలు పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని , ఫేయిల్ అయ్యామని నిరుత్సాహం చెంది ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ముందుకు వెళ్లాలని అప్పుడే అనుకున్నది సాధ్యమవుతుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాలిక్ శ్రీనివాస్ గుప్తాను శాలువాతో సన్మానించారు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరషత్ హై స్కూల్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ జగన్, ఏసు, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు మాలిక్ తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జోగినాథ జాతరకు రథోత్సవం సిద్ధం : రథ శికరస్థాపన



ఆందోల్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద లోహ రథం శ్రీ జోగినాథ్ స్వామి ఆలయ రథం జాతరకు సిద్ధమైంది. శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ శివ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథాన్ని ఇరు-వైపులా తాడులను బిగించి, వెనుక భాగంలో ట్రాక్టర్ సహాయంతో రథాన్ని ముందుకు కదిలించారు. ఆనవాయితీ ప్రకారం గౌని చౌరస్తా వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజు జరిగే శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవాన్ని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్తారు. జాతరను తిలకించేందుకు ఇతర జిల్లాల నుండి భారీగా తరలివస్తారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి శివ శేఖర్, రంగా సురేష్ గుప్తా, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, సభ్యులు నర్రా నగేష్, సంతోష్, లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆలోచనలే జీవిత గమనాలను నిర్ణయిస్తాయి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మనిషి తను ఏవిధంగా ఆలోచిస్తాడో జీవిత గమనంలో అలానే తయారవుతాడని మెదక్ కోర్టు సివిల్ న్యాయమూర్తి జితేందర్ అన్నారు. శనివారం సాయంత్రం పెద్దశంకరంపేటలోని సాయి చైతన్య పాఠశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంచి ఆలోచనలే వారిని మంచిదారిలో నడిపిస్తాయని పేర్కొన్నారు. విలువలు లేని విద్య వినశనానికి దారి తీస్తుందని నేటి తరం గ్యార్థులకు విలువలు, విదేయత, క్రమశిక్షణ, విచక్షణలతో కూడిన విద్య అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాల నుంచి కళాశాల స్థాయికి వెళ్లే విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత కూడా అలవడాలన్నారు. సంస్కారవంతమైన విద్యతో గొప్ప పౌరులుగా ఎదగాలని ఆయన ఆక్షాక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం, పాఠశాల కరస్పాండెంట్ గంగాధర గౌడ్, భూమేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ప్రారంభించిన మండల విద్యాధికారి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఎంపిక కాబడ్డ ఎనిగండ్ల ప్రాథమిక పాఠశాల మరియు కొల్చారం ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ల్యాబ్లను శనివారం మండల విద్యాధికారి సత్యనారాయణ రావు ప్రారంభించడం జరిగింది. తెలంగాణ ఆద్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌళిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో (ఫ్ ఎల్ ఎన్) లో కృత్రిమ మేథను ఉపయోగించి బోధన ను మెరుగుపరచడానికి మొదటి దశలో పైలెట్ ప్రాజెక్టు గా 6 జిల్లాల్లో ప్రారంభించిందని , ఆయా జిల్లాలలో మెరుగైన ఫలితాలు ఉన్నందున రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఈనెల 15 వ తారీకున ప్రారంభించాలని, సంకల్పించమని , ప్రతి జిల్లా నుండి ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖాధికారి , ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మరియు ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇలా ప్రతి జిల్లా నుండి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చిందన్నారు, ఈ క్రమంలో కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం కోసం కృషి జరుగుతుంది. .కృత్రిమ మేథ ను విద్యారంగంలో ఉపయోగించడం చాలా ఉపయోగకరమైన ఆలోచన అని ,ఎంపికైన పాఠశాలల . ఈ ఏ ఐ బోధన తక్కువ అభ్యసన స్థాయిలు కలిగిన విద్యార్థులకు వారివారి స్థాయిలకు అనుగుణంగా ప్రశ్నలను రూపొందించి ,వారిలో అభ్యసన సామర్థ్యాలు పెరిగేలా దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శతనాయన గారితో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబికా సోని మరియు భవాని ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎస్ ఎస్ సి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ స్టేషనరీ పంపిణీ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఎగ్జామ్ పాడ్స్ స్టేషనరీ ని మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... యువజన వికాసమితి సభ్యులు స్వచ్ఛందంగా విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాజీ సర్పంచిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కవిత, యువజన వికాసమితి అధ్యక్షుడు విజయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ ఎస్ విజయ్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, ట్రెజరర్ షణ్ముఖ ఉపాధ్యాయుల కృష్ణ గౌడ్, సత్యనారాయణ, రాజేష్, నాయకులు ఆంజనేయులు, నర్సింలు, భాస్కర్, సతీష్, మహేష్ సాయికుమార్ , నితిన్ కుమార్, స్వామి, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లాదుర్గం కాన్సిరాం నగర్లో ఘనంగా హెూలీ పండుగ సంబరాలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన అల్లాదుర్గం తో పాటు మరియు మండల వ్యాప్తంగా హెూలీ పండగను ఘనంగా జరుపుకున్నారు కాన్సిరాం నగర్ కాలనీలో మాజీ ఎంపిటిసి అనురాధ బలరాం కాలనీ మహిళలతో కలిసి హెూలీ సంబరాలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందోత్సవాలతో జరుపుకున్నారు హెూలీ పండుగ ను పురస్కరించుకుని శుక్రవారం నాడు హెూలీ పండుగను పిల్లలు,పెద్దలు,యువకులు, మహిళలు చిన్నారులు కలిసి ఆనందోత్సాహాలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ,వివిధ పాటలకు నృత్యాలు చేస్తూ ఆనందోత్వాలతో పండగను ఘనంగా జరుపుకున్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం సరికాదు: జిల్లా కలెక్టర్

**- ఎల్ ఆర్ ఎస్ రాయతిపై విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలి. - కాల్ సెంటర్ సిబ్బందికి ప్రజలతో మాట్లాడే విధానం పై అవగాహన కల్పించాలి. - ఎల్ఆర్ఎస్ రుసుము రాయతీపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఈ నెలాఖరు వరకు 25 శాతం ఉన్న రిబేటుపై అవగాహన కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.. శనివారం సాయంత్రం జిల్లాలోని రెవిన్యూ , మున్సిపల్ కమిషనర్లు , సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఈనెలాఖరు వరకు ప్రభుత్వం ఇస్తున్న 25% రాయతీపై అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం చెందారన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తుదారున కు ప్రభుత్వం అందిస్తున్న రిబేటుపై అవగాహన కల్పించి 100% దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యానర్లు గోడపత్రికలు, అడ్వర్టైజ్మెంట్ బోర్డులు అన్ని వార్డులలో ఏర్పాటు చేయాలని జన సమర్థం గల ప్రదేశాలలో ఆటోలో మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీలలోని కాల్ సెంటర్ సిబ్బంది ప్రజలతో మాట్లాడే విధానంపై అవగాహన కల్పించాలని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చేలా కాల్ సెంటర్ సిబ్బందికి నైపుణ్యం మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. దరఖాసుదారులకు ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న 25% రిబేటుపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. అధికారులు సిబ్బంది మొక్కుబడిగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో ఇంతవరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం డబ్బులు కట్టిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## కంప్యూటర్ శిక్షణ ద్వారా 3, 4, 5 తరగతులలో వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్య

**- ఎం.ఈ. ఓ బుచ్యా నాయక్**



తూప్రాన్ మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చిన్న గొట్టిముక్ల ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాలలో మొదటి విడతలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఎఫ్.ఎల్.ఎన్.ఏ.ఐ ప్రోగ్రాంను శివ్వంపేట ఎంఈఓ బుచ్యా నాయక్ ప్రారంభించారు. మెదక్ జిల్లాలో ఎంపికైన 17 పాఠశాలలో శివ్వంపేట మండలం కు రెండు పాఠశాలలు ఎంపికయ్యాయి. అందులో మొదటి స్కూల్ చిన్నగొట్టిముక్ల కాగా, రెండో స్కూల్ చండి ఎంపీపీఎస్ పాఠశాలలు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ బుచ్యా నాయక్ మాట్లాడుతూ వెనుక బడిన మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ద్వారా విద్యను అందించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్, ఉపాధ్యాయులు సురేష్, స్వాతి మేడం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్ అంటే అంత చిన్న చూపా

**: మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పునూరి వీరేశం**



కుకునూరుపల్లి, మేజర్ న్యూస్ : దళిత స్పీకర్ అంటే అంత చిన్న చూపా అని,బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్ ని అవమాన పరుస్తున్నారని కొప్పునూరి వీరేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ దొరల పార్టీ బీఆర్ఎస్ అని అధికారం కోల్పోయిన కూడా అహంకారం తగ్గలేదని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సభ్యత్వా%శీ% రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జగదీశ్వర్ రెడ్డి కి వత్తాసు పలుకుతూ కేటీఆర్ మరియు ఆయన పార్టీ దొరల పార్టీ అని నిరూపించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలపై చిన్న చూపు చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

## భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**:మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య**

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న ఉష్ణోగ్రత ప్రజలు అప్రమత్తంతోపాటు తగిన చర్యలు తీసుకోవాలని మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య తెలిపారు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ జారీ చేయడంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరం అయితేనే బయటకు రావాలని వచ్చేముందు వాహనదారులు తలకు హెల్మెట్ ధరించాలని తెలిపారు హైదరాబాద్ సంగారెడ్డి మంచిర్యాల జిల్లాలలో 42 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు ఒకవైపు ఎండలు పెరగడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు అవసరమైతేనే తప్ప ఎండలో బయటకు వెళ్లకూడదని సూచించారు బయటకు వెళ్లిన గొడుగులు వెంట తీసుకువెళ్లాలని సూచించారు ఎండ బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య సూచించారు.

# హోలీ పండగలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణ

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో హోలీ పండగ ఘనంగా జరుపుకున్నారు హోలీ పండగలోచిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు హోలీ అనేది వసంత రుతువును స్వాగతించే పండుగ. శీతాకాలపు నీలిమంటలు తొలగిపోయే రోజు. చెడుపై మంచి గెలిచిన సందర్భంగా ప్రత్యేకంగా మనము ఈ పండుగను నిర్వహించుకుంటాము. హోలీకి ఒకరోజు ముందే హోలీకా దహన్ చేస్తారు. అంటే చెడును అగ్నిలో వేసి కాల్చేస్తారు. భారతదేశంలో హోళికా దహన్ చాలా పెద్దగా నిర్వహించుకుంటారు. మన వైపు హోలీ పండుగను రంగుల చల్లుకోవడం ద్వారా నిర్వహించుకుంటాం. హోలీ పండగ ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుంది హోలీ ప్రతి ఒక్కరిని ఆప్యాయత అనురాగాలతో కలగలిపిన పండగ చిన్న పెద్ద కులమతాలకు అతీతంగా జరుపుకునే ఈ పండుగలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని ఆనందాలు వ్యక్తం చేశారు.



## తూప్రాన్ మున్సిపాలిటీలో మొండి బకాయిలను చెల్లించాలి సిడి ఎం ఏ స్పెషల్ ఆఫీసర్ పాద రాజేశ్వరరావు

**2024-25 ఆర్థిక సంవత్సరంకు ప్రాపర్టీ టాక్స్ ఈనెల 31 వరకు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయం లో శనివారం 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ప్రాపర్టీ టాక్స్ మరియు ఇతర నాన్ టాక్సెస్ కలెక్షన్ పై రివ్యూ నిర్వహించారు సిడిఎంఏ కార్యాలయం నుండి స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వరరావు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం నందు విచ్చేసి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆయన ఆయన మాట్లాడుతూ ఇంటి పనులు మొండి బకాయిలు, నల్ల బిల్లులు, దుకాణదారులు లైసెన్సులు సకలములో చెల్లించి ఈనెల 31 వరకు చెల్లించాలని తూప్రాన్ మున్సిపాలిటీకి అభివృద్ధికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు, మరియు మున్సిపల్ మేనేజర్ రఘువరన్, మరియు కార్యాలయ సిబ్బందితో ప్రాపర్టీ టాక్స్ మరియు వాటర్ చార్జెస్ మరియు ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్లపై పై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మరియు కలెక్షన్ పర్సంటేజ్ ని మెరుగుపరచుకోవడానికి పలు సూచనలు చేశారు, సకాలంలో పన్నులు చెల్లించని టాప్ 100 ప్రాపర్టీలకు రెడ్ నోటీస్లు జారీ చేసి అట్టి ప్రాపర్టీని జప్తు చేయవలసిందిగా ఆదేశించారు.

## సింగీతం గ్రామంలో మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో ఇస్తార్ విందు ఏర్పాటు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఏర్పాటు చేసిన ఇస్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ ముస్లిం సహోదరులు రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో ఉన్న మజీద్ లో శుక్రవారం రాత్రి సింగీతం గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఇస్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ముస్లిం మైనార్టీ సోదరులు హాజరు కావడం జరిగింది మహమ్మద్ సుల్తాన్ ఖాజా మియా మజీద్ ఇమామ్ ను ఘనంగా సన్మానం చేశారు రంజాన్ పండగ ప్రారంభం కావడంతో మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం మైనార్టీ సహోదరులు ఉపవాస దీక్షలు చేస్తున్నారు కాబట్టి వారికి ఇస్తారు విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు తమకు ఇస్తార్ విందు ఇచ్చిన గ్రామ యూత్ సభ్యులకు ముస్లిం మైనార్టీ సోదరులు అభినందనలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో మజీద్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ సుల్తాన్ ఖాజమీయా ఇమామ్ సాబ్ మినాథ్ సాబ్ శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు

జహీరాబాద్ మేజా న్యూస్ .. జహీరాబాద్ నియోజకవర్గం లోని న్యాల్కల్ మండలం గణేష్ పూర్ గ్రామ శివారులో నిమ్జు ప్రాజెక్టులో ఆ భూములకు ప్రభుత్వము నష్టపరిహారం ఇచ్చిన కొంతమంది అక్రమ దారులు అక్రమంగా ఎర్ర రాయి ని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను జప్తు చేసినట్లు హద్నూర్ ఎస్సై చల్లా రాజశేఖర్ పోలీస్ సిబ్బంది తో కలిసి వాహనాల్ని తనిఖీ చేస్తున్న క్రమంలో గణేష్ పూర్ గ్రామం నుండి రెండు ట్రాక్టర్లలో అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తుండగా వాటిని పట్టుకొని వివరాలు అడగగా ఎర్ర రాయికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడం తో ఎర్ర రాయిని అక్రమంగా తరలిస్తున్న ఆ రెండు ట్రాక్టర్లు స్వాధీన పరుచుకొని న్యాల్కల్ మండల తాసిల్దార్ కు అట్టి వాహనాలను అప్పగించామని ఎస్సై చల్లా రాజశేఖర్ వివరాలు వెల్లడించారు.